క్లుప్తంగా

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మిర్యాలగూడ టౌన్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు నాలుగు డీఏలను తక్షణమే మంజూరు చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ అన్నారు. బుధవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే డీఏ జీఓ వెల్లడించి అమలు చేయాలని తెలిపారు.

మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా నరేష్



మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా నరేష్ బదిలీపై రానున్నారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న సతీష్‌వర్మ నల్లగొండ ఎస్పీ కార్యాలయానికి (వీఆర్) అటాచ్ చేయగా ప్రస్తుతం మాడుగులపల్లి ఎస్ఐగా పనిచేస్తున్న నరేష్‌ను మిర్యాలగూడ రూరల్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

మిర్యాలగూడ అర్బన్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టూ టౌన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు బుధవారం మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ నిఘా ఉంటుందని తెలిపారు. ఏ సమయంలోనైనా వారి నివాసాల్లో తనిఖీలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీఐ నాగార్జున తదితరులున్నారు.

15 నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

మిర్యాలగూడ టౌన్: పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశు సంవర్ధక శాఖ డాక్టర్ రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామ పంచాయతీలతో పాటు 49 ఆవాస కేంద్రాల్లోని అన్ని గ్రామాల్లో మూడు టీంల ద్వారా వేయనున్నట్లు పేర్కొన్నారు.

బీఎంఎస్ జిల్లా కన్వీనర్‌గా అశోక్‌రెడ్డి



మిర్యాలగూడ టౌన్: భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) జిల్లా కన్వీనర్‌గా మిర్యాలగూడకు చెందిన ఉప్పల అశోక్‌రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం నల్లగొండలో నిర్వహించిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా కో కన్వీనర్‌గా యాదగిరి(రైల్వే), సందీప్ (పోస్టల్)లు ఎన్నికయ్యారు. ప్రాంతీయ సంఘటన మంత్రి రాం మోహన్ నియామక పత్రం అందజేశారు.

పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనపై హర్షం



మాట్లాడుతున్న మారం శ్రీనివాస్

మిర్యాలగూడ అర్బన్: పద్మశాలీల సంక్షేమం, అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల పద్మశాలీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మిర్యాలగూడలో ఆ సంఘం నాయకుడు, సామాజిక వేత్త మారం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జెల్లా భిక్షం, కృష్ణమూర్తి, తిరందాసు విష్ణు, నాగేందర్, నరసింహ ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

పెద్దఅడిశర్లపల్లి: ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో బుధవారం అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు విడియాల రామయ్య, సభ్యులు శేఖర్, సత్యం, పూరే జనార్దన్, వీరమళ్ల పరమేష్, భిక్షమయ్య, దొడ్డి లక్ష్మయ్య, మంచాల బాబు, వీరమళ్ల సతీష్, వెంకటయ్య, గోపాల్, రామనాథం, గణేష్, నగేష్, శ్రీనయ్య, కిశోర్, వెంకటేశం, సురేందర్ తదితరులున్నారు.

ఎన్నాళ్లీ నరకయాతన!

- అధ్వానంగా గ్రామీణ రహదారులు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు



కంకరతేలి అధ్వానంగా మారిన చక్కోలం - పిల్లిగుండ్లతండా రోడ్డు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని డొక్కలబావితండా–నేతాపురం రోడ్డు అధ్వానంగా మారింది. కంకర తేలి, గుంతలమయంగా మారింది. మిర్యాలగూడ పట్టణంతో పాటు, నిడమనూరు మండలంలో ప్రసిద్ధి గాంచిన కోటమైసమ్మ, దామరచర్ల మండలంలో బంగారు మైసమ్మ ఆలయాలకు వెళ్లాలంటే ఈ దారిగుండా వెళ్లాల్సి ఉంటుంది. తిరుమలగిరి మండలంతో పాటు ఇతర మండలాలకు చెందిన వారు ఈ మార్గం గుండానే ప్రయాణిస్తారు. రోడ్డు దెబ్బతినడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ప్రస్తుతం వరి నాట్ల సీజన్ కావడంతో వాహనాలు పరిమితికి మించి ఎక్కించుకొని ప్రయాణిస్తున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు జంకుతున్నారు.

యల్లాపురంతండా, పిల్లిగుండ్లతండా రోడ్డుదీ ఇదే పరిస్థితి..

యల్లాపురంతండా నుంచి పిల్లిగుండ్ల తండాకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని కంకరతేలి ఉంది. చింతలపాలెం, గోడుమడక, నెల్లికల్లు, ఎర్రచెరువుతండా, జాల్‌తండా, బట్టువెంకన్నబావి తండా గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే ఈ దారి గుండా రావాలి. నాగార్జునసాగర్‌కు వెళ్లే వారు కూడా ఈ మార్గంలోనే వెళ్తారు. కొంపల్లి నుంచి సుంకిశాలతండాకు వెళ్లే రహదారి కూడా పూర్తిగా కంకరతేలి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారులు మరమ్మతులకు గురై సంవత్సరాలు గడుస్తున్నా సంబంధిత ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



డొక్కలబావితండా, నేతాపురం రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. గుంతలు ఏర్పడటంతో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకయాతన పడుతున్నాం. మిర్యాలగూడ వంటి పట్టణాలకు వెళ్లాలంటే ఈ దారి మాకు చాలా దగ్గరగా ఉంటుంది. వర్షాలు వచ్చినప్పుడు గుంతల్లో నీరు చేరుతుంది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– సఫావత్ రంగసాయి నాయక్, గర్కనట్‌తండా

ప్రమాదాలకు గురవుతున్నాం



యల్లాపురంతండా, పిల్లిగుండ్లతండా రోడ్డు గుంతలమయంగా మారి కంకర తేలి ఉండటంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకున్న నాథుడు లేడు. నాగార్జునసాగర్‌కు వెళ్లాలన్నా, మండల కేంద్రానికి రావాలన్నా ఈ దారి నుంచే రావాలి. ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలి.

– వస్త్రపురి రామలింగయ్య, చింతలపాలెం

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిల్లర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయొద్దని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందించి ఆదుకోవాలన్నారు. రైతులకు, ట్రాక్టర్స్ డ్రైవర్లకు ఇబ్బందులు లేకుండా ఏ సమయంలో వచ్చినా వారి ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకునే విధంగా ప్రతి రైస్‌మిల్లు సహకరించాలని కోరారు. సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, మిల్లర్స్ భోగవెల్లి వెంకరమణచౌదరి, బండారు కుశలయ్య, గుడిపాటి శ్రీనివాస్, రేపాల అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయ కమిటీ ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న ఆలయ చైర్మన్ బిట్టు వసంత, కమిటీ సభ్యులు

త్రిపురారం: మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా అదే గ్రామానికి చెందిన బిట్టు వసంత ఎన్నికయ్యారు. బుధవారం ఆలయ ఈఓ నవీన్ ఆమెతోపాటు, ఆలయ కమిటీ సభ్యులు పేలపోలు సత్యనారాయణ, కొనకంచి వెంకటేశ్వర్లు, మొండికత్తి గురువయ్య, ధనావత్ నీమానాయక్‌లతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి త్రిపాఠి సంజయ్ కుమార్, ఇండ్ల ఏడుకొండలు, రాము, నక్క సైదయ్య, గద్దల దనుంజయ్య తదితరులు పాల్గొన్నారు.

టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడి నియామకం

మిర్యాలగూడ టౌన్: తెలంగాణ జన సమితి (టీజేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడిగా యాదయ్య నియామకమయ్యారు. ఈమేరకు బుధవారం నల్లగొండలో వారు జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి చేతులమీదుగా నియామకపత్రాలు అందుకున్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వెంకన్న

దేవరకొండ: బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆల్ ఇండియా సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఆల్ ఇండియా సమతా సైనిక్‌దళ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా సిద్ధించిన హక్కులు ప్రతి పౌరుడికి అందేవిధంగా సామాజిక పోరాటానికి ఆల్ ఇండియా సమతా సైనిక్‌దళ్ సారథులు సంసిద్ధులు కావాలన్నారు. కార్యక్రమంలో బరపటి వెంకటయ్య, నక్క వెంకటేష్, యేకుల అంబేద్కర్, పానుగంటి శ్రీకాంత్, భూతం రవి, జిల్లా రాములు, ఇరిగి లింగయ్య, బుడిగ గిరి తదితరులున్నారు.

కనులపండువగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం



కొండమల్లేపల్లి: కల్యాణానికి హాజరైన భక్తులు



హాలియా: కల్యాణం తిలకిస్తున్న భక్తులు

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండలం కోల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని మంత్రియతండాలో బుధవారం శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం కనులపండువగా సాగింది. రమావత్ లచ్చిరాం కవిత దంపతులు స్వామి వారికి మకర తోరణం సమర్పించారు. కల్యాణం అనంతరం దేవేందర్, ఉష దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడ్గుల లక్ష్మియాదగిరి, ఇరిగేషన్ డీఈ రూప్‌సింగ్, రవీందర్, బావోజీలచ్చిరాం, బాలునాయక్, పాండు, విజయ్, సిద్ధు, భక్తులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం

హాలియా: పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అష్టబంధన మహాలయ సంప్రోక్షణ మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయంలో సీతారాముల స్వామి వారి కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు, మాజీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, చిన్న నారాయణ గౌడ్, టైంస్కూల్ చైర్మన్ మందా నరేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు చీదళ్ల లింగయ్య, వీరమల్ల కృష్ణయ్య, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, సక్రూనాయక్, శివకుమార్, వేణు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం

నిడమనూరు: గోవిందమాంబ– వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిడమనూరు మండల కేంద్రంలో బుధవారం స్వామివారి కల్యాణం జరిపించారు. ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, ఎదుర్కోళ్లు, స్వామివారి కల్యాణం, మధ్యాహ్నం అన్నదాన నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు చేపట్టారు. విశ్వనాథుల రమేష్, కొడోజ కృష్ణాచారి, మదనాచారి, నర్సింహాచారి, వసంతరావు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాని వెంకటేశ్వర్లు–శ్రీదేవి దంపతులు విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, విజయలక్ష్మి, రజితమ్మ, సునంద, ప్రమీల, విజయదుర్గ, విజయలక్ష్మి, గీత, రేణుక ఉన్నారు.

అడవిదేవులపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

అడవిదేవులపల్లి: అడవిదేవులపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు నీలిమా, అంకిరెడ్డి, సురేష్‌కుమార్, మునీశ్వరీ, శోభ, పార్వతి, వాజీద్‌అలీ, చంద్రకళ, శేఖర్‌రెడ్డి, సోమలింగం, శ్రీనయ్య, హిమబిందు, లలిత, హుస్సేన్, సైదా, సురేఖ తదితరులున్నారు.

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం చెరుపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

పెద్దవూర: మండల కేంద్రంలోని శాంతినికేతన్ గురుకుల పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాలలో చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులు కాటేపల్లి రమేష్, వినోద, ఎండీ.ఖాజాబేగం, నడ్డి నాగరాజులను పాఠశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నడ్డి ఆంజనేయులు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మండలంలో ధరణి పెండింగ్ దరఖాస్తులను ఈనెల 14 నుంచి పరిశీలించనున్నట్లు తహసీల్దార్ హరిబాబు బుధవారం తెలిపారు. 14న గూడూరు, వెంకటాద్రిపాలెం, 15న చింతపల్లి, యాద్గార్‌పల్లి, 16న తుంగపాడు, నందిపాడు, 17న మిర్యాలగూడ, ఆలగడపలో పరిశీలిస్తామని పేర్కొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంలోని వింజమూరు, కుర్రంపల్లి, తక్కెళ్లపల్లిలో గురువారం ధరణి దరఖాస్తుల పరిశీలన ఉంటుందని తహసీల్దార్ విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు. శుక్రవారం చింతపల్లి, మల్లారెడ్డిపల్లి, హోమంతాలపల్లి, శనివారం నసర్లపల్లి, గడియగౌరారం, తీదేడు గ్రామాల్లో ఉంటుందని పేర్కొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

పెద్దవూర: మండలంలోని గర్నెకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం హిమవంతరెడ్డి, ఉపాధ్యాయులు వసంతకుమార్, సీఆర్‌పీ శంకర్, పాఠశాల హెచ్‌ఎం భాగ్యమ్మ, శారద, వినయ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దవూర: గర్నెకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



హాలియా: అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి



దేవరకొండ: మాట్లాడుతున్న ఎంపీటీసీ గౌతమిరాంసింగ్



మిర్యాలగూడ టౌన్: అంగన్‌వాడీ కేంద్రంలో స్వదేశీ బొమ్మలను ప్రదర్శిస్తున్న టీచర్లు

హాలియా: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవంలో ఆమె మాట్లాడారు. ఈసందర్భంగా పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, ఏఎన్‌ఎం పార్వతి, అంగన్‌వాడీ టీచర్స్ వజ్రమ్మ, గోవిందమ్మ, మంగమ్మ, సునిత, ఆశాలు రాజకుమారి, సైదమ్మ, సోని, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం

దేవరకొండ: చిరుధాన్యాలతో గర్భిణులు, బాలింతలకు మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వెంకట్, కమలమ్మ, బుజ్జి, విద్యావతి, సాలమ్మ తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్షం

అడవిదేవులపల్లి: పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, శోభ, రమాదేవి, మణెమ్మ, రేణుక, పిల్లల తల్లులు, కిశోర బాలికలు తదితరులున్నారు.

స్వదేశీ బొమ్మల ప్రదర్శన

మిర్యాలగూడ టౌన్: పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్వదేశీ బొమ్మలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, లక్ష్మి, సత్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి విజయ్‌కుమార్, కిశోర బాలికలు తదితరులున్నారు.

పోషకాహారం తీసుకోవాలి

త్రిపురారం: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని అంగన్ వాడీ సూపర్‌వైజర్ ఫరిదా బేగం అన్నారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా త్రిపురారం మండలంలోని రాగడప అంగన్ వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రజిత, ఆశ వర్కర్లు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కాలంచెల్లిన తినుబండారాల విక్రయం

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడలోని ప్రముఖ కార్పొరేట్ సంస్థకు చెందిన మార్ట్‌లో కాలం చెల్లిన చాక్లెట్లు, బ్రెడ్లు, తదితర తినుబండారాలు బై వన్ గెట్ వన్ ఫ్రీ అని ఆఫర్లు పెట్టి విక్రయాలు సాగిస్తున్నారని స్థానికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. బుధవారం మార్ట్‌కు వచ్చిన ఓ వ్యక్తి చాక్లెట్లు కొనుగోలు చేశాడు. ఇంటికి తీసుకెళ్లి చూడగా డేట్ ఎక్స్‌పైర్ అయి ఉంది. దీంతో వాటిని మార్ట్ మేనేజర్‌కు చూపించాడు. అంతేకాకుండా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా.. మూడు రోజుల క్రితం మార్ట్‌కు వచ్చిన ఓ వ్యక్తి బ్రెడ్ తీసుకోగా అందులో పురుగులు ఉండడంతో మార్ట్‌లోనే గొడవకు దిగినట్లు తెలిసింది. ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం



పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్ దంపతులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని అద్దంకి– నార్కట్‌పల్లి బైపాస్(రామచంద్రాగూడెం) హనుమాన్ సర్కిల్ వద్ద అభయాంజనేయ దేవాలయ రెండవ అంతస్తు స్లాబ్ నిర్మాణానికి బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్–నాగలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆలయంపై 54 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్‌భాస్కర్, రమేష్, శ్రీనివాస్, బాబి, సంతోష్‌రెడ్డి, మదన్‌మోహన్, సైదిరెడ్డి, అంతయ్య, భాస్కర్‌రెడ్డి, మధుసూదన్‌రావు, గోవింద్‌రెడ్డి, పత్తిపాటివ నవాబు, రమేష్, శ్రీనివాస్, రమేష్, అశోక్, నాగరాజు తదితరులున్నారు.

కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి



మిర్యాలగూడ: పరీక్ష ప్యాడ్‌లు అందజేస్తున్న డాక్టర్ మునీర్, ఎస్ఐ శ్రీనునాయక్

మిర్యాలగూడ: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అన్నారు. బుధవారం ఐఏఎస్ శరత్, జనమైత్రి ఫౌండేషన్ సంయుక్తంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులకు వన్ టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్‌తో కలిసి పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు, నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, ఉపాధ్యాయులు వీర రాఘవులు, ఇందుమని, ఎల్లమ్మ, రజని, సుకుమారి, విజయలక్ష్మి, షమీంఅక్తర్, వెంకటయ్య, కౌన్సిలర్ ఫర్జానా మోయిస్, కైరళీ స్కూల్ కరస్పాండెంట్ అమ్మద్, అమీర్‌అలీ, సందీప్, యాదగిరి, షాహీర్ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

డిండి: మండల పరిధిలోని తవక్లాపూర్, రహమంతాపూర్ ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, వెంకటయ్య, సీతారాంరెడ్డి, లాలయ్య, ఆంజనేయులు, అలివేలు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

పెద్దవూర: మండలంలోని వెల్మగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఎంఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గవ్వ హిమవంతరెడ్డి, ఉపాధ్యాయులు వసంతకుమార్, రామకృష్ణారెడ్డి, మహేష్, కృష్ణబాబు, పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఫౌండేషన్ సభ్యులు రాజేష్, పరమేష్, జయకృష్ణ, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు: స్థానిక కేజీబీవీ, ఆదర్శ పాఠశాల, జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఎంఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రంజిత, ఎంఎస్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు రాజేష్, పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేష్, కృష్ణ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

హాలియా: జానపాటి సోమయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జానపాటి భాస్కర్, లావణ్య, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చేగొండి కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దాసా వెంకన్న, ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావు గౌతమ్, సునిత, శ్యామల, నాయకులు గురజాల సైదయ్య తదితరులున్నారు.

విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

నిడమనూరు: పదో తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ నూనె సుదర్శన్ అన్నారు. బుధవారం నిడమనూరు మండలంలోని తుమ్మడం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. పరీక్ష రాసేటప్పుడు తీసుకోవాల్సిన మెలకువలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, ఎర్రబెల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వీడాలి

త్రిపురారం: విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలని ధర్మరక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు అనుముల నవీన్ కుమార్ అన్నారు. బుధవారం ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో త్రిపురారం మండలంలోని చెన్నాయిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండా లింగయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కుంచె వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు స్వీయ ఆత్మరక్షణపై శిక్షణ



శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

అడవిదేవులపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాంనాయక్ అన్నారు. బుధవారం అడవిదేవులపల్లి మండలంలోని మొల్కచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు స్వీయ ఆత్మ రక్షణపై శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో పీఎం శ్రీ పథకంలో భాగంగా మొదటి విడతలో ఎంపికైన పాఠశాలలో మొల్కచర్ల ప్రాథమికోన్నత పాఠశాల ఉందని తెలిపారు. అనంతరం ట్యూటర్ వెంకటేష్ బాలికలకు స్వీయ ఆత్మరక్షణలో మెలకువలు నేర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న, విజయలక్ష్మి, కృష్ణయ్య, సునిత ఉన్నారు.